# జీఎన్ఎస్ఎస్, కడప స్పెషల్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యల స్వీకరణ



**కడప,పెన్ పవర్ నవంబర్ 1 :** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్ అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలేరు – నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసేకరణ, పరిహారం, విస్తరణ సంబందిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్ష



**అనంతపురం,పెన్ పవర్ నవంబర్ 1 :** ఉరవకొండ మండలంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో కౌకుంట్ల లోని తన నివాసంలో రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక వాణిజ్య పనులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి మాట్లాడుతూ ఉరవకొండలో ప్రధానంగా డ్రైనేజీ , త్రాగునీటి సరఫరా అంశాలలో ప్రత్యేక దృష్టిని సారించాలని సంబంధిత శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధుల వినియోగం మరియు అమలవు తున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనితీరు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు మంజూరైన నిధుల వివరాలు జరుగుతున్న పనుల విషయాలు అలాగే ఆయుష్మాన్ భారత్ ద్వారా హెల్త్ క్లినిక్కులనిర్మాణం ఉరవకొండ పట్టణంలో నూతన కాయగూరల మార్కెట్ ఏర్పాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు పై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని అవసరమైన మేరకు ప్రతిపాదన నివేదికలను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. మండల కేంద్రంలో చాలా కాలంగా పాతబడిన భవనాలు మండల స్థాయిలో ఉన్న వాటిని పరిశీలించి నూతన కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలామంది నిరుపేదలు ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని అర్హులకు ఇంటి స్థలాలు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవిప్రసాద్ పంచాయతీరాజ్ డిఇ రసూల్ ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో సతీష్ సుప్రీం పంచాయతీ సెక్రెటరీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.





# దేశ సమైక్యతను, సంస్కృతిని, విలువలను కాపాడాలి..!

## భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. శనివారం సాయంత్రం యోగివేమన విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనంలోని అన్నమయ్య సెనేట్ హాలులో.. ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవ వేడుక సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులకు భారత ఔన్నత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాష తీయదనం, కడప జిల్లా కళా సాహిత్య విశిష్టతను విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివరించారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి... వారి మనోభావాలను అందిపుచ్చుకుని.. విలువైన సందేశాన్ని ఇచ్చారు. దేశ సమైఖ్యతకు, దేశ అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో.. నేటి యువత కీలక పాత్ర పోషించాలని విద్యార్థులకు వెంకయ్యనాయుడు సూచనలిచ్చారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని, విద్యా వికాశంతో పాటు యోగా, క్రీడలు, కళలు, సాహిత్యం, మానసిక వికాసంపై దృష్టి సారించాలని హితవు పలికారు. మన కట్టుబొట్టు, మన సంస్కృతి సంప్రదాయాలు, మన వేశాభాషలు, మన యాస.. కు కాపాడుకోవడం ముఖ్యం వెంకయ్యనాయుడు సూచించారు. అందం, చందం, హుందాతనం.. అన్నీ అవసరమే.. వాటితో పాటు మాటతీరు, మర్యాద మనన్నలు, పెద్దలంటే గౌరవం, ఆరోగ్యకరమైన భారతీయ ఆహారపు అలవాట్లను అవలంభించాలని సూచించారు. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలి, ప్రతి ఒక్కరూ.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని కేటాయించాలి. ప్రేమనుబంధాలను బలపరుచుకోవాలి, అనురాగం.పెంపొందించాలన్నారు.

సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలి. ఈర్ష్య ద్వేషాలను పక్కన పెట్టి.. ఆప్యాయత, అనురాగాలను పెంపొందించాలని.. విద్యార్థులకు వెంకయ్యనాయుడు హితోపదేశం చేశారు. జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైసీయూ విసి బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్ కడప జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, శ్రీశైలం దేవస్థానం ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు శశి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు ఘనంగా వీడ్కోలు





**తలుపుల పెన్ పవర్ నవంబర్ 1 :** పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమం ముగించుకుని శనివారం సాయంత్రం 05:35 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనంగా వీడ్కోలు లభించింది.

ఈ సందర్భంగా హెలీ ప్యాడ్ లో సీఎం కు ఆత్మీయ వీడ్కోలు పలికిన... రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మరియు జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మౌర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ తదితరులు వీడ్కోలు పలికారు.





## పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ

# ప్రజలకు సేవలందించాలి

## అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి




**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 01 :** అఖిల భారత సర్వీసుల అధికారులుగా దేవుడిచ్చిన మంచి అవకాశం.. సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతున్న 15 మంది IPS,IFS,ICAS, ISS (అఖిల భారత సర్వీసుల అధికారులు) జిల్లాలో కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయ పురం, కర్నూల్ మున్సిపాలిటీ లలో కార్యకలాపాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చారు. ఈ నెల 01 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శనివారం వీరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, పర్యాటక ప్రాంతాలు, ఇతర వివరాల ను గురించి అఖిల భారత సర్వీసుల అధికారులకు వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. సానుకూల దృక్పథంతో పని చేస్తూ, మనం పని చేస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు నష్టపోకుండా

# కనీస మద్దతు ధర కల్పించాలి



## – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 01 :** పత్తి రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిన్నింగ్ మిల్లు ప్రతినిధులను ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తిని బాగా ఆరబెట్టి తీసుకొని వెళ్తే మంచి ధర వస్తుందని రైతులలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. వర్షాల నేపథ్యంలో తడిసిన పత్తిని రైతులు ఆరబెడుతున్నా తేమ శాతం కొంచెం ఉంటుందన్నారు.. తేమ శాతం 12 శాతం మాత్రం ఉంటేనే కొనుగోలు చేయకుండా, 14 శాతం తేమ ఉన్నా కూడా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కలెక్టర్ జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను కోరారు.. పత్తిని కొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో అమౌంట్ ను వెంటనే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ పత్తిని కొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో అమౌంట్ ను జమ చేయడంలో అలసత్వం చేయకుండా వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ మొన్నటి నుండి 188 గ్రామాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు.. ప్రస్తుతం 139 రైతుల నుండి 3 వేల 12 క్వింటాల్ పత్తిని ప్రొక్యూర్ చేశారన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధికారులు

# పారదర్శకంగా విధులు నిర్వహించాలి




**నంద్యాల, పెన్ పవర్ నవంబర్ 01 :** ప్రభుత్వ అధికారులు తమ విధులను పారదర్శకంగా నిర్వహించి అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 2025 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, ఎసిబి అధికారులు కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతి చోటు చేసుకోకుండా ఉండే దిశగా ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 122 శాఖల్లో అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) కూడా ఒక ముఖ్యమైన విభాగమన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎవరైనా తప్పు దారిలో వెళ్తే వారిని సరైన మార్గంలో నడిపించడంలో ఎసిబి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా ఒకరిద్దరు ఉద్యోగులు అవినీతికి పాల్పడితే, దాని చెడు ప్రభావం మొత్తం శాఖకు మోపడం వల్ల ప్రజల్లో ఆ శాఖపై ప్రతికూల అభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్టర్ ప్రదర్శించి, ప్రజలకు అందించే ప్రతి సేవకు అవసరమైన సమయం, విధానం స్పష్టంగా చూపించాలన్నారు.

# అవినీతి నిర్మూలనపై అవగాహన ర్యాలీ






**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** అవినీతి నిర్మూలన వారోత్సవాల సందర్భంగా కడప నగరపాలక సంస్థ మరియు అవినీతి నిర్మూలన శాఖ–కడప వారు సంయుక్తంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కార్యదర్శులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ నుండి మహావీర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్నవారందరూ అవినీతిని నిర్మూలించేందుకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవినీతి పై అవగాహన పెంచడం, పారదర్శక పరిపాలనను ప్రోత్సహించడం లక్ష్యమని కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర తెలిపారు.




కడప నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పెన్ పవర్ దినపత్రికను ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు.

## అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి ఆహ్వానం



**కడప పెన్ పవర్,నవంబర్01 :** శనివారం మాజీ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ వెంకయ్య నాయుడుని నవంబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగు కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వాన పత్రికను దర్గా శిష్యులు అందిం చారు. ఈ సందర్భంగా దర్గా ప్రాముఖ్య తను అడిగి తెలుసుకున్న వెంకయ్య నాయుడు మతసామరస్యానికి ప్రత్యేక కడప పెద్ద దర్గా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రం అని వెంకయ్య నాయుడు వెల్లడించారు

## దేశ రక్షణ కోసం త్యాగాలు... రూ.3 లక్షల విరాళాన్ని అందచేసిన మహిళా సంఘాల సభ్యులు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 1 :** దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ కు అందచేసిన రూ. 3 లక్షల విరాళానికి సంబంధించిన మెగా చెక్ ను శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా సంఘాల తరఫున జిల్లా సమాఖ్య సభ్యులు జిల్లా కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు సంబంధించిన 30 వేల సభ్యుల నుండి, ప్రతి సభ్యురాలి నుండి రూ.10 చొప్పున సేకరించి, మొత్తం రూ.3.00 లక్షలను ఫ్లాగ్ డే నిధికి అందజేయడం మహిళా సంఘాల సామాజిక బాధ్యతకు నిదర్శనమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని విరాళాలు అందచేయాలని కలెక్టర్ సూచించారు. తమ కుటుంబ సభ్యుడు సైనికుడిగా ఎదుర్కొంటున్న పరిస్థితిని చూస్తూ, సైనిక కుటుంబాలు ఎంతో బాధను అనుభవిస్తూ ఉంటాయని, ఆ కుటుంబాల్లో ఒకరిగా తనకు ఆ బాధ తెలుసు అని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు కూడా తమ వంతు సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. పి. రమణారెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సీతా బాయి, కార్యదర్శి బి.ఏ. భాగ్యలక్ష్మి, ట్రెజరర్ జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి యోగివేమన యూనివర్సిటీలో విద్యార్థినీ విద్యార్థులకు దివ్య సందేశం...






**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** విద్యార్థులు తెలివితేటలకు సాన పెట్టి కొత్త సవాళ్లను అధిగమిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని మేటిగా నిలిపేలా క్రమశిక్షణ గలిగిన పౌరులుగా తయారవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ఉద్బోధించారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో నూతన పరిపాలనా భవనంలోని అన్నమయ్య సెనేట్ హాలులో.. ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవ వేడుక సందర్భంగా విద్యార్థులతో జరిగిన సమావేశంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు హజరై మాట్లాడుతూ చారిత్రక సాంస్కృతిక , కళా సాహిత్య, ఆధ్యాత్మిక గొప్పదనం ఉన్న కడప జిల్లా విశిష్టతనను కొనియాడారు. భారత ఔన్నత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాష తీయదనం, విద్యార్థులకు అర్థమయ్యేలా తెలిపారు. ేశ సమైఖ్యతకు, దేశ అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో యువత కీలక పాత్ర కీలకమని విద్యార్థులకు బాధ్యతను గుర్తు చేశారు. భారతదేశ, జిడిపి ప్రపంచ జిడిపిలో 26% ఉన్నదని అది భారతదేశ గొప్పదనమన్నారు. అభివృద్ధిలో భారతదేశం అత్యంత వేగంగా ముందుకు వెళు తోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పేర్కొందన్నారు. ప్రపంచంలోకెల్లా గొప్ప ప్రజాస్వామ్య దేశం భారతదేశానిదేనన్నారు. ప్రపంచంలోని 12 మల్టీ నేషనల్ కంపెనీలలో భారతీయులు సీఈవోలుగా ఉన్నారని వివరిస్తూ దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను వినియోగించాలన్నారు. నవభారత ఏక్తా శిల్పి సర్దార్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని ఉద్బోధించారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలన్నారు. ఆయన పద్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తిత్వం అలవడుతుందన్నారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి ప్రాధాన్యత ఇవ్వాలని, గురువులను, పెద్దలను గౌరవించాలన్నారు. గురువు కేది ప్రత్యామ్నాయం కాదని గూగుల్ చెడిపోయిన మరమ్మత్తు చేసేది గురువేనన్నారు.యువత సృజనాత్మక శక్తిని కోల్పోకూడదు. టెక్నాలజీని కొంతవరకే సద్వినియోగించుకోవాలన్నారు. సహజ సిద్ధమైన ఆహారపు అలవాట్లను అనుసరించాలని, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ ఆరోగ్యవంతంగా నైపుణ్యత గల యువతగా తయారు కావాలన్నారు. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలి, ప్రతి ఒక్కరూ.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని కేటాయించాలి. ప్రేమనుబంధాలను బలపరుచుకోవా లన్నారు. సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలి. ఈర్ష్య ద్వేషాలను పక్కన పెట్టి.. ఆప్యాయత, అనురాగాలను పెంపొందించాలని.. విద్యార్థులకు హితోపదేశం చేశారు. వేషం భాష వేరైనా మనమంతా ఒక్కటేనన్నారు. ఇన్ని భాషలు నేర్చుకున్న అమ్మ భాషను మరువద్దని కోరారు. అమ్మ భాష కంటి చూపు లాంటిదని ఆంగ్లభాష కళ్లద్దాలు లాంటిదని చెబుతూ అవసరమైన చోటనే ఇతర భాషలు మాట్లాడాలన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని, విద్యా వికాసంతో పాటు యోగా, క్రీడలు,సాహిత్యం, కళలు, మానసిక వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. వై వి యు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రదర్శించిన చిత్రకళ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రం ఆకట్టుకునేలా ఉన్నాయంటూ వారి సృజనాత్మకతను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైవియూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. రిజిస్ట్రార్ పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు రెండు రోజుల వైయస్సార్ కడప జిల్లా పర్యటన









**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** యోగి వేమన విశ్వవిద్యాలయం లోని ఆడిటోరియం నందు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు. యోగి వేమన విశ్వ విద్యాలయం నకు విచ్చేసిన మాజీ ఉప రాష్ట్రపతి గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్, కడప ఆర్డీఓ జాన్ ఎర్విన్ స్వాగతం పలికారు.

## యోగివేమన యూనివర్సిటీలో... మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముప్పవరపు..





**వైయస్సార్ కడప పెన్ పవర్ నవంబర్ 01 :** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు రెండు రోజుల వైయస్సార్ కడప జిల్లా పర్యటన లో భాగంగా శనివారం మ.1.25 గం.లకు కడప విమానాశ్రయమునకు చేరుకొన్నారు. కడప విమానాశ్రయం లో మాజీ ఉపరాష్ట్రపతి కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ రాజశేఖర్, కడప ఆర్డీఓ జాన్ ఎర్విన్ స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన ఆర్&బి అతిథి గృహం నకు చేరుకున్న మాజీ ఉప రాష్ట్రపతి కి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, తదితరులు స్వాగతం పలికారు. మాజీ ఉపరాష్ట్రపతి వారికి శ్రీశైలం దేవస్థానం ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు,వై ఎస్ ఆర్ కడప జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జె.వెంకట సుబ్బారెడ్డి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు శశి భూషణ్ రెడ్డి స్టేట్ స్పోక్ పర్సన్, భారవి, శ్రీనివాసులు, విశ్వ హిందూ పరిషత్ ప్రచార, ప్రసార జిల్లా ప్రముఖ్ సమ్మి రెడ్డి కృష్ణా రెడ్డి, డా. శివానాయక్, రామ చంద్రా రెడ్డి పలువురు బిజెపి నాయకులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు.

## ప్రతి పంటకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయాలి

### – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 01 :** ప్రతి పంటకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో ఈ క్రాప్ నమోదును కలెక్టర్ పరిశీలించి, రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రికార్డుల్లో నమోదైన పంటలు వాస్తవంగా పొలాల్లో సాగు చేయబడుతున్నాయా లేదా అని పరిశీలించారు. పుల్లయ్య, లక్ష్మన్న రైతుల పొలాలను సందర్శించి ఉల్లిపాయ పంటను పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి ప్రస్తుత పంట స్థితి, పెట్టుబడి, సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.. ఉల్లిపాయ పంటను రైజ్డ్ బెడ్స్ పద్ధతిలో సాగు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు..తద్వారా భారీ వర్షాలు , నీటి నిల్వల కారణంగా పంట నష్టం జరగకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. పత్తి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న కోత వివరాలను తెలుసుకున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. మంచి నాణ్యత కలిగిన పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 ధరగా కొనుగోలు జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.



రైతులు పత్తిని శుభ్రంగా, పొడిగా, సరిగా ప్యాక్ చేసి విక్రయించాలన్నారు. ఉల్లిపాయ, పత్తి పంటలను కోత అనంతరం సరిగా ఆరబెట్టడం ద్వారా మెరుగైన నాణ్యతతో మంచి ధరలు పొందవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి రుఫస్, హార్టికల్చర్ అధికారి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## 'ప్రభుత్వం ఆధ్వర్యంలో బ్రౌన్ జయంతి నిర్వహణ' హర్షణీయం

### – అభినందనీయం ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** తెలుగు భాషా సాహిత్యాలు ఈరోజు ఇంత దేదీప్యమానంగా వెలుగుతున్నాయంటే దానికి మూలం సిపి బ్రౌన్ అని, అలాంటి తెలుగు భాషా సముద్ధారకుని జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామమని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ సిపి బ్రౌన్ దొరగారు ఆంధ్ర భాషా సేవకే జన్మించాడనిపిస్తుందని, శిథిలమైపోతున్న తాళపత్ర గ్రంథాలను సేకరించి, సంస్కరింపజేసి, కాగితాలపై ఎత్తి రాయించి, పాఠక భేదాలను పరిశీలించి ముద్రించిన తెలుగు వెలుగని అన్నారు. ఈ ఆంగ్ల దొర ఆంధ్ర భాషాభివృద్ధికి చేసిన పని తెలుగు వారెవ్వరూ చేయలేదని చెప్పడంలో అతిశయోక్తి లేదని, బ్రౌన్ సేకరించిన గ్రంథాల నుండే కందుకూరి వీరేశలింగం పంతుల 'ఆంధ్ర కవుల చరిత్ర', చిలుకూరి వీరభద్ర రావు 'ఆంధ్రుల చరిత్ర', ఉద్భవించాయంటే మనకు ఆశ్చర్యం కలుగుతుందన్నారు. కాలం లో కలసిపోయిన వేమన కీర్తిని నిలబెట్టిన ఘనత మొదట బ్రౌన్ కే దక్కుతుందని, 'నేను వేమనను కనుగొంటిని' ఆయన నా కవి అని గుండెపై చేయి పెట్టి చెప్పిన ఘనుడు బ్రౌనేనని, కడపలో ఇల్లు కట్టుకొని, కడప జిల్లాలో పుట్టిన వేమన కీర్తిని బ్రౌన్ విశ్వవ్యాప్తం చేశాడని, వేమన పద్యాలను లాటిన్,ఆంగ్ల భాషల్లోకి అనువాదం చేశారని, నాడు వేమనకు వెలుగునిచ్చిన బ్రౌన్ ను నేడు వేమన విశ్వవిద్యాలయం అక్కున చేర్చుకోవడం చూస్తే బ్రౌన్ కంటే వేమన చాలా ముందరి కాలం వాడైనా వారిద్దరికీ ఏదో విడదీయరాని అనుబంధ ముందనిపిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఉదాత్తమైన ఈ నిర్ణయం సముచితమని,సమంజసమని,భాషా ప్రేమికులందరికీ హర్షణీయమన్నారు.'మధురకవి'డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ బ్రౌన్ మహాశయుడు తెలుగు భాష పై పట్టు సాధించడానికి ఆంధ్ర గీర్వాణ చందస్సు నేర్చుకున్నాడని, చివరకు దానిపై ఒక పుస్తకమే రాశాడని, తరువాత తెలుగు వ్యాకరణాన్ని నేర్చుకుని ఆంగ్లంలో తెలుగు వ్యాకరణాన్ని రాశారని, వేమన పద్యాలు సులభంగా అర్థం కావాలంటే ఒక నిఘంటువు కావాలని గుర్తించి,కేవలం వేమన పద్యాల కోసమే నిఘంటువును రూపకల్పన చేసిన దీక్షా దక్షుడని అన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు మురళి, సాహితీ మిత్రులు దేవరశెట్టి గంగయ్య, యడవల్లి రామలింగయ్య, సత్యనారాయణ, ప్రకాశం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3న బ్రౌన్‌లో సి.కె.సంపత్ కుమార్ 85వ జయంతి, స్మారకోపన్యాసం

**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** యోగి వేమన విశ్వవిద్యాలయం7 ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 3వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు బ్రౌన్ స్మారక గ్రంథాలయ స్థలదాత సి.కె.సంపత్ కుమార్ 85వ జయంతి, సారకోపన్యాసం నిర్వహించనున్నట్లు సంచాలకులు ఆచార్య జి.పార్వతి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య బి.రాజశేఖర్, విశిష్ట అతిథులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, సభాధ్యక్షులుగా బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పాల్గొనగా, స్మారకోపన్యాసంలో భాగంగా 'శ్రీశ్రీ వచన సాహిత్యం' అనే అంశంపై తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు ప్రసంగించనున్నట్లు తెలిపారు.

## 2026 రచయితల మహాసభలకు ఆహ్వానం

**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచయితల సంఘం కార్యవర్గంతో శనివారం సాయంత్రం కడప స్టేట్ గెస్ట్ హౌస్ లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని గౌరవపూర్వకంగా కలసి వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2026 లో రాష్ట్రస్థాయిలో జరిగే రచయితల మహాసభలకు ఆహ్వానించి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వెంకయ్య నాయుడు గారు మహాసభలకు తప్పకుండా వస్తానని చెప్పారని, అలాగే ఆయన వైయస్సార్ కడప జిల్లాలో జరిగే సాహిత్య కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి డాక్టర్ పొదిలి నాగరాజు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య,డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, వెల్లాల వెంకటేశ్వరాచారి,డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు, విష్ణు ప్రియా తదితరులు హొటల్స్ అధినేత టంగుటూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జల ఇబ్బందులు తొలగించడమే మా ప్రధాన ధ్యేయం : హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్ నవంబర్ 01 :** ధర్మవరం పట్టణంలోని గిరిరాజ కాలనీలో నెలల తరబడి పరిష్కారం లేని డ్రైనేజ్ సమస్యను గుర్తించి, ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని బీజేపీ చొరవ తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శనివారం స్వయంగా గిరిరాజ కాలనీకి వెళ్లి డ్రైనేజ్ కాలువ శుభ్రపరిచే పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాలువలో మురుగు నీరు నిల్వవడంతో దుర్వాసన, దోమల సమస్యలు తీవ్రమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న హరీష్ బాబు, మునిసిపల్ సిబ్బందిని సమన్వయం చేస్తూ తక్షణమే శుభ్రత కార్యక్రమం చేపట్టేలా చేశారు. ప్రజల సమక్షంలో కాలువలో పేరుకుపోయిన మురుగును తొలగించి, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ "ప్రజల సమస్యలు మా సమస్యలే. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రతి కాలనీలో శుభ్రత, డ్రైనేజ్, రోడ్ల సమస్యలను క్రమంగా పరిష్కరిస్తాం. ప్రజల ఇబ్బందులు తొందరగా తొలగించడం బీజేపీ ధ్యేయం," అని అన్నారు.


## హాథిరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలి







**తిరుపతి పెన్ పవర్ నంబరు 01 :** హాథిరాంజీ మఠంను పూర్వం ఉన్న భవనం లాగా పాత తరహాలోనే పునర్నిర్మిస్తామని, హాథిరాంజీ మఠం నందు బంజారాలకు మొదటి ప్రధాన్యతతో వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాథిరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని స్థానిక తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మరియు ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య లతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ హాథిరాంజీ మఠం కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు మనం ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తూ వారి యొక్క సూచనలు సలహాలను కూడా తీసుకున్నామని అన్నారు. హాథిరాంజీ మఠం మొత్తంగా కూల్చివేస్తారని అపోహలు నెలకొన్నాయని అలాంటివి అపోహలు పడవద్దని గాంధీ రోడ్డు వైపున ఉన్నటువంటి భాగం మాత్రమే ధ్వంసం అయిందని, హాథిరాంజీ మఠమును మొత్తంగా 10 జోన్లుగా విభజిస్తే అందులో ఉత్తరం వైపున ఉన్నటువంటి రోడ్డు మొదటి అంతస్తు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యాయని తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రసన్న కుమార్ మరియు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ ఆర్.ఎన్,ఎస్ మూర్తి విజయవాడ వారు తెలిపారన్నారు. అందులో ఉత్తరం వైపు ఉన్న రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు పూర్తిగా ధ్వంసమయ్యాయని, అలాగే కారిడార్ కూడా ద్వంసమయిందని రూఫ్ కూడా చాల వరకు పాడయిందని అన్నింటిని కూడా పునర్ణిర్మాణం చేయవచ్చని పరిశీలించి తెలిపారన్నారు. పూర్వం దీనిని మద్రాస్ టెర్రస్ రూఫింగ్ టెక్నాలజీని ఉపయోగించి నిర్మించారని, అదే తరహాలో ఇప్పుడు పునర్నిర్మాణం చేయవచ్చన్నారని తెలిపారు. ఇందులో కేవలం సున్నపు మోర్టారు, చెక్క, ఇటుకలను మాత్రమే ఉపయోగిస్తారని, ఇందులో సిమెంటు, కాంక్రీటు మరేవి లేవని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం దీనిని రెయిన్ ఫారెస్ట్ సిమెంట్ కాంక్రీట్ అని పిలుస్తామన్నారు. త్వరితగతిన పునర్ణిర్మాణం చేసి బంజారాలకు సంబంధించి భక్తులకు వసతి సౌకర్యం, వ్యాపారస్తులకు కూడా వారి సౌకార్యార్థం దుకాణాలను అందుబాటులోనికి తిసుకోస్తామని తెలిపారు. కావున హంథిరాంజీ మఠ0ను అధికారులు, సాంకేతిక నిపుణుల సమన్వయంతో పునర్నిర్మించుటకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్.డి.ఓ రామ్మోహన్, శ్రీ కాళహస్తి ఈ.ఓ బాపి రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ కార్పోరేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేష చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటి మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ నరసింహ చారి, హంథిరాంజీ మఠ0 ఇంజనీర్, మునిసిపల్ కార్పోరేషన్ ఇంజనీర్ లు, తిరుపతి తహసీల్దార్ సురేష్, పలు రాజకీయ ప్రజా ప్రతినిధులు, దుకాణాదారులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్‌తో ఉన్న అనుబంధం





Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS




**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** దాజీ మాస్టర్ హార్ట్‌ఫుల్‌నెస్ మరియు సహజ్ మార్గ్ ఆధ్యాత్మిక సాధన సందర్భంలో మాస్టర్‌తో ఉన్న బంధం గురించి విస్తృతంగా మాట్లాడారు. ఈ అంశంపై ఆయన బోధనలు ప్రధానంగా ఈ క్రింది అంశాల చుట్టూ తిరుగుతాయి:

**బంధం యొక్క స్వభావం ప్రేమ మరియు భక్తి (భక్తి) :** ఈ బంధాన్ని తరచుగా గాఢమైన, షరతులు లేని ప్రేమ మరియు భక్తితో కూడినదిగా వర్ణిస్తారు. మాస్టర్ పట్ల (లేదా దివ్యత్వం పట్ల) ప్రేమ అనేది ఆధ్యాత్మిక పురోగతికి మూల పునాది మరియు వేగవర్ధకమని దాజీ నొక్కి చెప్పారు.

**అంతర్గత మార్గదర్శి :** ఆయన ఏమని నొక్కి చెబుతారంటే, నిజమైన మాస్టర్ అంటే హృదయంలో నివసించే అంతర్గత మార్గదర్శి లేదా దివ్య ఉనికియే. బాహ్య మాస్టర్ సాధకుడిని ఈ అంతర్గత వాస్తవానికి అనుసంధానించడానికి సహాయం చేస్తారు. సాధనలో ముందుకు సాగుతున్న కొద్దీ, దృష్టి ఈ అంతర్గత అనుబంధం వైపు మళ్లుతుంది ("లోపల ఉన్న మాస్టర్‌తో అనుసంధానం అవ్వండి").

**నిరంతర స్మరణ :** సహజ్ మార్గంలో ఒక ముఖ్యమైన అభ్యాసం మాస్టర్‌ను నిరంతరం స్మరించుకోవడం. ఈ స్మరణ కేవలం భౌతిక ఉనికి కంటే మరింత శక్తివంతమైనదని మరియు సాధకునిపై జరుగుతున్న ఆధ్యాత్మిక పనికి సహాయపడుతుందని దాజీ చెపుతారు.

**మాస్టర్ పాత్ర ఆధ్యాత్మిక కార్యం (ట్రాన్స్‌మిషన్) :** మాస్టర్ యొక్క ప్రాథమిక పాత్ర ప్రాణహుతి ఇవ్వడం. ఇది సాధకుని యొక్క హృదయం మరియు చైతన్యాన్ని శుద్ధి చేసి, శుభ్రపరిచే ఆధ్యాత్మిక శక్తి, ఇది లోతుగా పాతుకుపోయిన ముడులు మరియు సంస్కారాలను విప్పుతుంది.

**ప్రయాణంలో కీలక పాత్ర :** ఆత్మను బంధించే "ఈ ముడులను విప్పడంలో", ఆధ్యాత్మిక ప్రయాణాన్ని సులభతరం చేయడంలో మాస్టర్ పాత్ర చాలా కీలకం అని దాయిజి పేర్కొన్నారు.సవాళ్లలో సహాయం: జీవితంలోని సవాళ్లను అంగీకరించడానికి మరియు అధిగమించడానికి మాస్టర్ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన సాధకులకు హామీ ఇస్తారు.

**శిష్యుడి వంతు శరణాగతి:**

దాజీ శరణాగతి గురించి ఉపన్యాసాలు ఇచ్చారు, ఇందులో అహంకారాన్ని వదిలివేసి, ప్రక్రియను మరియు మాస్టర్ యొక్క మార్గదర్శకత్వాన్ని విశ్వసించడం ఉంటుంది. సాధన మరియు అనుభవం: ఆయన ప్రజలను "సంశయవాదులుగా ఉండండి. అభ్యాసాన్ని పరీక్షించండి. మీరే చూడండి" అని బలంగా ప్రోత్సహిస్తారు.

ఈ బంధం గుడ్డి నమ్మకంపై ఆధారపడకుండా, హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం మరియు శుద్ధి (క్లీనింగ్) ద్వారా పొందిన అనుభవపూర్వక పరివర్తనపై ఆధారపడి ఉంటుంది.


**చెందిన భావన:**

శిష్యుడి యొక్క జీవిత లక్ష్యాన్ని ఉన్నత ఆధ్యాత్మిక లక్ష్యంతో సమలేఖనం చేసే, "మాస్టర్‌కు మరియు మిషన్‌కు చెందిన భావన"ను ఆయన నొక్కి చెబుతారు.

## మత్స్యకార సంఘాలతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ




బనగానపల్లి పెన్ పవర్ నవంబర్ 1 : బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు రిజర్వాయర్ పరిధిలోని మత్స్యకార సంఘాలు, కుటుంబాలతో సమావేశమైన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకొచ్చిన అవుకు, సంగ పట్టణం, మెట్టుపల్లి గ్రామాల మత్స్యకారులు మత్స్యకార కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని భరోసా ఇచ్చిన మంత్రి మత్స్యకారులకు చేపల వేటకు అవసరమైన వలలు, బోట్లు వంటి అత్యాధునిక పరికరాలు సబ్సిడీ ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తుందన్న మంత్రి.




"A cultured tongue rules the kingdom of the heart!"

------ Lalaji

"సంస్కారవంతమైన నాలుక హృదయ సామ్రాజ్యాన్ని పాలిస్తుంది!"




Egotism అహంకారం Ego :

"As long as Ego is present, a person feels happy when praised and hurt when criticised. There is no telling how far such Egotism will go!"

------ Babuji

"అహం ఉన్నంత వరకూ, వ్యక్తి పొగడ్తలకు సంతోషపడతాడు, విమర్శలకు బాధపడతాడు. అటువంటి అహంకారం ఎంత దూరం వెళుతుందో చెప్పలేము!"




మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు.. జిల్లా కలెక్టర్, యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి వారి నుండి సత్కారం, సత్కారం, సన్మానం కార్యక్రమ చిత్రాలు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి




**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 01 :** ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శనివారం మూడవ రోజు రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, కమర్షియల్ ట్యాక్స్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు..వివిధ శాఖల జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తమ శాఖ కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించాల్సిన సేవలన్నీ సక్రమంగా అందించాలన్నారు.. అలాగే ప్రజల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు..ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను ఓపిగ్గా వినాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, అలాగే ఐవీఆర్‌ఎస్ ద్వారా వచ్చే ప్రజాభిప్రాయ సేకరణ కూడా సానుకూలంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్వో డా.భాస్కర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ,డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

– జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం



**తిరుపతి పెన్ పవర్ నవంబర్ 1 :** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పండుగ వాతావరణం తరహాలో ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జేఈవో శ్రీ వీ. వీరబ్రహ్మం అధికారులకు సూచించారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి ఉన్నతాధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, భక్తుల రద్దీని ముందస్తుగా అంచనావేసుకుని అందుకుతగ్గట్లు వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శాఖలవారీగా అనుమతులు పెండింగ్ లో ఉంటే వెంటనే అప్రోవల్ తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. అమ్మవారి గరుడ వాహన సేవ, గజ వాహన సేవ, పంచమి తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని, భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు, క్యూ లైన్లు, సెక్యూరిటీ, పద్మసరోవరంకు ప్రవేశం, నిష్క్రమణ, మెడికల్, పారిశుద్ధ్యం పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తిరుమలలో విద్యుద్దీపాలంకారాలు, ఫలపుష్ప ప్రదర్శన ఏవిధముగానైతే భక్తులను ఆకట్టుకున్నాయో అదేరీతిలో తిరుచానూరులో ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ , గార్డెన్ విభాగాధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుచానూరు పరిసర ప్రాంతాలు పారిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 16 అంకురార్పణ నుండి పంచమి తీర్థం వరకు అధికారులు రాజీపడకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చలువ పందిళ్లు, రంగోలీలు, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాల ప్రదర్శనలు ఉండాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదాలు అందించేలా నవజీవన్, తోళప్ప గార్డెన్స్, పూడీ, హైస్కూల్ ప్రాంతాలలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమి తీర్థం రోజున అలిపిరి నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపులో భక్తులకు ముందస్తుగా సమాచారం తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని, భక్తులకు తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన శ్రీవారి సేవకులను సమీకరించుకోవాలన్నారు. ఎస్వీబీసీ ద్వారా బ్రహ్మోత్సవాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలను అందించాలన్నారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు.

**బ్రహ్మోత్సవాల వాహన సేవల వివరాలు.**

– నవంబరు 11వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు – 17-11-2025 (సోమవారం) ధ్వజారోహణం(ధనుర్ లగ్నం) చిన్నశేష వాహనం – 18-11-2025(మంగళ వారం) పెద్దశేషవాహనం హంసవాహనం – 19-11-2025(బుధవారం) ముత్యపు పందిరి వాహనం సింహవాహనం – 20 -11-2025(గురువారం) కల్పవృక్ష వాహనం హనుమంత వాహనం – 21 -11-2025(శుక్ర వారం) పల్లకీ ఉత్సవం గజవాహనం – 22-11-2025(శనివారం) సర్వభూపాలవాహనం సా. స్వర్ణరథం, గరుడవాహన – 23-11-2025(ఆదివారం) సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం – 24-11-2025(సోమవారం) రథోత్సవం అశ్వ వాహనం – 25-11-2025(మంగళవారం) పంచమీతీర్థం ధ్వజావరోహణం. – నవంబర్ 26న పుష్పయాగం.

ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, ఎఫ్ఎఅండ్ సీఏవో శ్రీ ఓ. బాలాజీ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఐటి జీఎం శ్రీ డి. పణికుమార్ నాయుడు పలువురు డిప్యూటీ ఈవోలు, అర్చకులు శ్రీ బాబు స్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అవుకు పట్టణంలోని డ్రైనేజ్ నిర్మాణ పనుల భూమి పూజ




**అవుకు పెన్ పవర్ నవంబర్ 1 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక బాధ్యతతో పనిచేస్తుంది. చంద్రబాబు ఆధ్వర్యంలో నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ – అభివృద్ధిని సమపాలల్లో ప్రజలకు అందిస్తున్నాం. ఆర్థికంగా ఇ ఇబ్బందులు ఉన్న ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేస్తుంది. దశాబ్దాలుగా అవుకు పట్టణం నిర్లక్ష్యానికి గురి అయింది. గతంలో 2014 – 19 మధ్య సిసి రోడ్లు చేపట్టడం జరిగింది. అవుకు పట్టణంలో దశాబ్దాలుగా డ్రైన్లు లేకపోవడంతో రోడ్లపై నీరు నిల్వ ఉండే పరిస్థితి. దీనితో రహదారులు బురదమయంగా మారి కొన్నిసార్లు ప్రమాదాలకు దారి తీసేవి. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మురుగు నీరును వాగులోకి తీసుకువెళ్లే విధంగా రూ. కోటితో డ్రైన్లు నిర్మాణం చేపడుతున్నాం. ఇప్పటికే అవుకు పట్టణంలో రూ. కోటి 50 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. మరో రూ. 2.5 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగింది. నేడు ఎస్సీ కాలనీ పెరగడంతో పట్టణం పెరిగింది... కానీ ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. డ్రైన్లు లేకపోవడంతో మిద్దెలపై నుంచి నీరు రోడ్డు పైకి వచ్చే పరిస్థితి.. దీనికి శాశ్వత పరిష్కారం కోసమే డ్రైన్ల నిర్మాణంపై దృష్టిపెట్టాం.అవుకు మండల వ్యాప్తంగా మొత్తంగా రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మరో రూ. 5 కోట్లతో అభివృద్ధి పనులకు త్వరలో ఆమోదం తెలుపుతున్నాం. ఇప్పటికే అవుకు మండలంలో రూ. 8 కోట్లతో ఆర్&బి రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. రహదారులకు సంబంధించి టెండర్లు పిలిచాం.. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఆలోచనతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నాం

## నవంబర్ నెలలో తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి పెన్ పవర్ నవంబర్ 1 : నవంబర్ 01, 08, 15, 22, 29 తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. నవంబర్ 05వ తేదీన పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు అష్టోత్తర కలశాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు స్వామివారు పుష్కరిణికి వేంచేపు చేస్తారు. నవంబర్ 10న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 5.30 గం.లకు స్వామివారు పుష్కరిణికి వేంచేపు చేస్తారు. నవంబర్ 20న ఉదయం 09.00 గం.లకు అమావాస్య, సహస్ర కలశాభిషేకం, రాత్రి 7.00 గం.లకు హనుమంత వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

నవంబర్ నెలలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో : నవంబర్ 02న కైశిక ద్వాదశి ఆస్థానం నవంబర్ 05న పౌర్ణమి గరుడసేవ నవంబర్ 14, 21, 28 తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. నవంబర్ 07న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.నవంబర్ 15న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు మాడ వీధులలో విహరిస్తారు.

నవంబర్ 26న శ్రావణం నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు మాడ వీధులలో భక్తులను కటాక్షిస్తారు.

## మెరుగైన విద్యా బోధన, పోషక విలువలతో మధ్యాహ్న భోజనం

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు,పెన్ పవర్ నవంబర్ 01 :** విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో ఉన్న ఉర్దూ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పాఠశాల లో ఉన్న కిచెన్ షెడ్ ను పరిశీలించారు. మెనూ ప్రకారం ఈరోజు ఏమి వంట చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారు చేసే సమయంలో శుచి, శుభ్రత పాటించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.

**విద్యార్థులతో విడిగా మాట్లాడిన కలెక్టర్ :** పాఠశాలల తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు, ఇతరులు ఎవరూ లేకుండా, ప్రత్యేకంగా విద్యార్థులను మాత్రమే గదిలో ఉంచి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.. అదే పద్ధతిలోనే పంచ లింగాల ఉర్దూ హై స్కూల్ లోని 6 వ తరగతి, 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనాలు పెడుతున్నారా? భోజనాలు రుచిగా ఉంటున్నాయా? పాలు ఇస్తున్నారా? ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెప్తున్నారు? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో ఉన్న సమస్యల గురించి హెడ్ మాస్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, ఉర్దూ హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమం నకు అపూర్వ స్పందన





**కడప పెన్ పవర్ నవంబర్ 1 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం మరియు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష గారు, వెస్ట్ జోన్ మండల అధ్యక్షుడు నాగ మల్లారెడ్డి గారు, 50వ డివిజన్ ఇంచార్జ్ రమణ గారు... వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు కడప నగరంలోని 50వ డివిజన్ పాలంపల్లి నందు నిర్వహించిన కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజాద్ భాష మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అభిమానులు, డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ సుబ్బయ్య,కార్పొరేటర్లు బసవరాజు, అజ్మతుల్లా, మధువర్దన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బాదుల్లా, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి జమీల్, నగర రైతు విభాగ అధ్యక్షుడు రుకా అశోక్ రెడ్డి, నగర ఐటీ వింగ్ అధ్యక్షులు నందలూరు ఫయాజ్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు ఇబ్రహీం మియా, సాంబ, ఈశ్వర్, సురేష్, సాయిఫ్, అబ్దుల్ సుభాన్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును సత్కరించిన రామగిరి బాబా సమితి అధ్యక్షుడు షిండే భాస్కర్



**కడప పెన్ పవర్ నవంబరు 1 :** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ను రామగిరి బాబా సేవా సమితి అధ్యక్షుడు షిండే భాస్కర్ సన్మానించారు రామగిరి బాబా కడపలో మోచంపేట నందు గల శివాలయంలో జీవ సమాధి కాబడ్డారు. ఆయన హిమాలయాల్లో తపస్సు చేసి ఇక్కడికి వచ్చి ఇక్కడ శిష్యులను తయారు చేసి అనేక మహిమాలను చూపించారు ప్రతి సంవత్సరం జూన్ నెల యందు రామగిరి బాబా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఉపరాష్ట్రపతికి తెలియజేశారు రామగిరి బాబా చిత్రపటాన్ని ఆయనకు బహుకరించి శాలువతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణ యాదవ్ వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.